# India-U.S. Foreign Office Consultations

January 31, 2023

## భారత్-యూఎస్ విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు

జనవరి 31, 2023

న్యూఢిల్లీలో 2023 జనవరి 31న జరిగిన భారత్ –అమెరికా (యూఎస్) విదేశాంగ కార్యాలయ వార్షిక సంప్రదింపులకు (ఎఫ్‌వోసీ) విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ వినయ్ మోహన్ క్వాత్రా మరియు అమెరికా విదేశాంగ శాఖ రాజకీయ వ్యవహారాల విభాగం అండర్ సెక్రటరీ గౌరవనీయ Ms. విక్టోరియా న్యూలాండ్ సహాధ్యక్షత వహించారు.

2022 అక్టోబర్‌లో విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి అమెరికా పర్యటన సందర్భంగా నిర్వహించిన చర్చలకు కొనసాగింపుగా ఎఫ్‌వోసీ నిర్వహించబడింది. భారత్-అమెరికా సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకునే దిశగా తీసుకుంటున్న చర్యల పురోగతిని ఇరు పక్షాలు సమీక్షించాయి.

దక్షిణాసియా, హిందూ మహాసముద్రం మరియు ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సమకాలీన ప్రాంతీయ పరిణామాలు కూడా చర్చకు వచ్చాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వరం మరియు సమృద్ధి సాధించే లక్ష్యంతో స్వేచ్ఛాయుత, సమ్మిళిత ఇండో-పసిఫిక్ సాధనకు కట్టుబడి ఉన్నామని ఇరు పక్షాలు పునరుద్ఘాటించాయి.

క్వాడ్, ఐ2యూ2, ఇండో-పసిఫిక్ ఎకనమిక్ ఫ్రేమ్‌వర్క్ (ఐపీఈఎఫ్) మరియు ఇండో-పసిఫిక్ మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్ ఇనీషియేటివ్‌తో సహా వ్యూహాత్మక ఉమ్మడి ప్రయోజనాలను ప్రతిఫలించే పలు చర్యలు, ఫ్రేమ్‌వర్క్‌లను విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి మరియు అండర్ సెక్రటరీ న్యూలాండ్ సమీక్షించారు.

ప్రస్తుతం జీ20కి భారత్ అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో ఇరు వర్గాలు కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. అలాగే ఐక్యరాజ్యసమితి (యూఎన్)తో సహా బహుళపక్ష వేదికలు మరియు అంతర్జాతీయ సంస్థల్లో అలాగే పరస్పర ప్రయోజనాలు ఇమిడి ఉన్న అంతర్జాతీయ అంశాల్లోనూ సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవడానికి వారు అంగీకరించారు.

పరస్పర అవగాహనను పెంపొందించుకోవడంలోనూ అలాగే తదుపరి వృద్ధి అవకాశాలను గుర్తించేందుకు మరియు భారత్-అమెరికా భాగస్వామ్యాన్ని పెంపొందించుకునేందుకు తోడ్పడేలా తరచుగా చర్చలు కొనసాగించేందుకు ఈ ఫలవంతమైన మరియు ప్రాముఖ్యత కలిగిన సమావేశం ఇరు వర్గాలకు ఉపయోగపడింది.

**న్యూఢిల్లీ**
**జనవరి 31, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.